బాధితులకు అండగా ఉండాలి

జగిత్యాల, సెప్టెంబర్ 4: ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రమంతటా వరద ఉధృతితో అతలాకుతలం అవుతున్నదని, ప్రజాప్రతినిధులు బాధితులకు అండగా ఉండాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులు, సభ్యులు స్థానికంగా పరిస్థితి పరిశీలన చేసి సహాయక చర్యలు చేపట్టాలని నిర్ణయించుకొని ఆ దిశగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఖమ్మంలో మున్నేరు వాగును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతోనే ముంపునకు గురైనట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తనవంతుగా పరిహారం కనీసం రూ.5 వేల కోట్ల గ్రాంట్ కల్పించాలని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గ్రాంట్ కోసం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్, గాజుల రాజేందర్, నందయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 4: రేచపల్లి గ్రామానికి చెందిన తునికి జగన్ మంగళవారం రాత్రి పెరుకపల్లి బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడి మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని బుధవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. అలాగే, పెంబట్ల గ్రామానికి చెందిన చంది రాజ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, నాయకులు సిలివేరి మధన్, కొండ్ర రాంచందర్ రెడ్డి, ఎడమల లక్ష్మారెడ్డి, భుక్యా లావణ్య, మోత్కురి ప్రసాద్ గౌడ్, రాజిరెడ్డి, బైరవేని మహేశ్, ఒడ్నాల జగన్, తేలు రాజు, రమేశ్, అజ్మీర శ్రీనునాయక్, రాయమల్లు, రాజన్న, రమేశ్, కొమురయ్య, మహేశ్ తదితరులున్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 4: రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ తోకల భూమేశ్వర్ తండ్రి నర్సయ్య కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, తోకల భూమేశ్వర్‌ను బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజం, నాయకులు మహిపాల్‌రెడ్డి, జనార్దన్, ఆశిరెడ్డి రాజేశం, తిరుపతిగౌడ్, కాశిరెడ్డి, సాధిక్, రాంమోహన్‌రెడ్డి, అక్షయ్, తదితరులున్నారు.

గణేశ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- మండపాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలి
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్, పక్కన ఎస్పీ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్లు

జగిత్యాల, సెప్టెంబర్ 4: గణేశ్ నవరాత్రోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన గణేశ్ ఉత్సవాల సందర్భంగా చేపట్టే ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి నిమజ్జనం అయ్యేదాకా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణేశ్ మండపాల వద్ద ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కావాల్సిన క్రేన్లు, జేసీబీలు, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం కల్పించాలని ఆయా కమిషనర్లు ఆదేశించారు. విద్యుత్ అధికారులు వినాయక మండపాలు, నిమజ్జనం రోజున విగ్రహాలు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని సూచించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో 150 మంది గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచుతామని, లైఫ్ జాకెట్లు సమకూర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్‌లు, మెడికల్ క్యాంపు, ఫస్ట్ ఎయిడ్ మందులు అందుబాటులో ఉంటాయని వైద్యాధికారులకు తెలిపారు. ఎక్సైజ్, అగ్నిమాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. నిర్ణీత సమయానికి నిమజ్జనం చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపం, విగ్రహం ఎత్తు, ఏ రోజున నిమజ్జనం చేస్తారో వివరాలు ఇవ్వాలని సూచించారు. ఆయా తేదీల్లో విగ్రహాలను నిర్ణీత సమయానికి తరలించి, నిమజ్జనం చేసేలా అందరూ సహకరించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములో నీరు, ఇసుక నిల్వ ఉంచాలని సూచించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు రెండు రోజులు నిమజ్జనం ఉన్నందున ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, డీఎస్పీ రఘుచందర్, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంత రావు, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

మట్టితో తయారు చేసిన గణేశ్ విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కలెక్టర్ సత్యప్రసాద్ కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 2000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించి చెరువుల్లో నిమజ్జనం చేస్తే నీళ్లు కలుషితమవుతాయని పేర్కొన్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని పిలుపునిచ్చారు. అధికారులు కనక జ్యోతి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


జగిత్యాల: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

జగిత్యాల, సెప్టెంబర్ 4: పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్థానిక శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టారు. శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, సెప్టెంబర్ 4: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, జీర్ణ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్, ద్యావనపల్లి అభిలాష్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకం విజయసాగర్, నాయకులు రావు శ్రీనివాస్‌రావు, గణేశ్, ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 4: అంతర్గాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య ఏక్ పేడ్ మాకే నామ్‌లో భాగంగా మునగ, కరివేపాకు మొక్కలు నాటారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సరళా రాణి, దయామతి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం

విద్యార్థిని సన్మానిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, నాయకులు

సారంగాపూర్, సెప్టెంబర్ 4: అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించడం అభినందనీయమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పేర్కొన్నారు. మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన రామగిరి సిద్ధార్థ అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తాచాటి సిల్వర్ మెడల్ సాధించగా, బుధవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముమ్ముందు మరెన్నో విజయాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్‌లో సిద్ధార్థకు సహాయం అందిస్తామన్నారు. జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు రాజశేఖర్, రాజు, నరేశ్, ప్రమోద్, ఆశన్న, రాజన్న, వెంకటేశ్, రవి, రాజిరెడ్డి, దుబ్బన్న, రాజేందర్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు

మల్యాల, సెప్టెంబర్ 4: మండల కేంద్రంలోని పలు రేషన్ దుకాణాల్లో బియ్యం నాణ్యతను సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ అధికారి కృష్ణ, క్వాలిటీ కంట్రోలర్ రశీద్ పరిశీలించారు. దుకాణంలో స్టాక్ నిల్వ, రికార్డుల్లోని వివరాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రేషన్ బియ్యం నాణ్యతగా ఉన్నట్లు తెలిపారు. వారి వెంట సివిల్ సప్లయ్ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎఫ్ఐ నర్సింహస్వామి, కృష్ణ తదితరులున్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 4: జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో బుధవారం సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు రాపాక నిఖిల్, జస్వంత్, విఘ్నేష్ పాల్గొన్నారు.

లింగాపూర్‌లో పెద్ద చెరువు మత్తడి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

పెగడపల్లి, సెప్టెంబర్ 4: వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యం మెరుగుపర్చాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెగడపల్లి మండలం లింగాపూర్, శాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. లింగాపూర్ చెరువు పూర్తి స్థాయిలో నిండగా, కట్టను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, చెరువు కట్ట, మత్తడి, తూములకు శాశ్వత మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న లో-లెవల్ కల్వర్టుల పై నుంచి వరద నీళ్లు వెళ్లడంతో రాకపోకలు నిలిచిపోయి, ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రూ.5 కోట్లు మంజూరు చేసి, వీటన్నింటిని హై-లెవల్ బ్రిడ్జీలుగా నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. వర్షాలతో జరిగిన నష్టం, లో-లెవల్ కల్వర్టులపై కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, నాయకులు బుర్ర రాములుగౌడ్, వొరుగల శ్రీనివాస్‌యాదవ్, పూసాల తిరుపతి, శేఖర్, రమేశ్, విజయ భాస్కర్, సత్తిరెడ్డి, పురుషోత్తం, అనిల్‌గౌడ్, నవీన్, మహేందర్, వినోద్, నారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు బ్రిడ్జిని సందర్శించిన జువ్వాడి

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 4: కల్లూరు గ్రామ శివారులోని వాగుపై ఉన్న వంతెన వరదకు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. లో లెవల్ బ్రిడ్జి కావడంతో వానాకాలం వచ్చిందంటే వరదనీరు పారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. బ్రిడ్జికి మరమ్మతులు చేయించి హైలెవెల్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. వంతెన పై నుంచి వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ దెబ్బతినడంతో పలు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. అంతకుముందు పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకుడు బీర్నంది నర్సింహాచారి ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. అలాగే, పట్టణంలోని గడి ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్‌ను ప్రారంభించి, విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, సంగ లింగం, గంధం గాందర్, నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, సత్యనారాయణ, రమేశ్, కాశిరెడ్డి, మార్గం ప్రతాప్, ఒట్టె సతీశ్, కరుణాకర్, ఏఈవో నరేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

కొడిమ్యాల, సెప్టెంబర్ 4: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేసి గోదావరిఖనికి బదిలీపై వెళ్తున్న సంజీవయ్యను బుధవారం కళాశాలలో సన్మానించారు. కళాశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. బదిలీపై వెళ్తున్న అధ్యాపకురాలు ఇంధూరను సన్మానించారు. జిల్లా ఇంటర్ విద్యా నోడల్ అధికారి వెంకటేశం, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు ఉన్నారు.

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 4: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తున్నామని ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. పాఠశాలలో బుధవారం ఆమె విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గురుకులంలో విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కొత్త భవనంలో విద్యుత్, ప్లంబింగ్ పనులు పూర్తయినట్లు చెప్పారు. బెడ్లు, డెస్క్ బల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాలకు పంపించాలని, గురువారం నుంచి పదో తరగతి, ఇంటర్ తరగతులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కాగా, బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరంలో 20 మంది, రెండో సంవత్సరంలో ముగ్గురు విద్యార్థులు మాత్రమే వచ్చారు.

వైద్యసేవలపై అవగాహన కల్పించాలి

కథలాపూర్, సెప్టెంబర్ 4: గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వ వైద్యసేవలపై సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి ఎండీ సమీయొద్దీన్ ఆదేశించారు. కథలాపూర్ పీహెచ్‌సీతో పాటు సిరికొండ పల్లె దవాఖానలో గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న వైద్యసేవలను బుధవారం ఆయన పరిశీలించారు. గర్భిణులకు ప్రతి నెలా పీహెచ్‌సీల్లో వైద్య పరీక్షలు చేసి, ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యేలా వైద్యసిబ్బంది చూడాలన్నారు. ఆయన వెంట సూపర్‌వైజర్ శ్రీధర్, వైద్యసిబ్బంది చిన్నరాజు, అశోక్ తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల నిరసన

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 4: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని సబ్‌స్టేషన్ల ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తెడ్డు గంగారాం, సీనియర్ నాయకుడు బండ రాజవీరు, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు వెన్నమల్ల శ్రీనివాస్, సంపత్, రాజేశ్, పూర్ణచందర్, రాజేంద్రప్రసాద్, కిరణ్, తిరుపతి, లక్ష్మణ్, సాగర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 4: తాగి వాహనం నడుపుతూ దొరికిన సారంగాపూర్ మండలం రంగాపూర్‌కు చెందిన వేములవాడ మహేశ్‌కు నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం తెలిపారు. పట్టణంలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

అసిస్టెంట్ లైన్‌మెన్‌కు అభినందన

మేడిపల్లి, సెప్టెంబర్ 4: వారం రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో కరెంట్ స్తంభాలు కింద పడిపోతున్నాయి. గమనించిన ట్రాన్స్‌కో అసిస్టెంట్ లైన్‌మెన్ రంజిత్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్తంభాలను సరి చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూశాడు. వర్షంలో కూడా విధులు నిర్వహించి కరెంట్ స్తంభాలను సరి చేసిన రంజిత్‌ను గ్రామస్తులు అభినందించారు.

యువకుడి అదృశ్యం

కొడిమ్యాల, సెప్టెంబర్ 4: నమిలకొండ గ్రామానికి చెందిన శ్రీకాంత్ కరీంనగర్‌లో ఇంటర్వ్యూ ఉందని ఈ నెల 3న ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లు, తెలిసిన చోట్ల వెతకగా ఆచూకీ లభించలేదు. బుధవారం శ్రీకాంత్ తల్లి లక్ష్మి రాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ తెలిపారు.

గ్రంథాలయ సమస్యలు పరిష్కరిస్తా

జగిత్యాల, సెప్టెంబర్ 4: జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో లైబ్రరీని బుధవారం ఆయన సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శకుంతల, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్, కౌన్సిలర్లు కూసరి అనిల్, ముస్కు నారాయణ రెడ్డి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

వెల్గటూర్, సెప్టెంబర్ 4: ఎండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, సెప్టెంబర్ 4: భీమారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బొల్లబత్తుల సంపత్ బదిలీ కాగా, బుధవారం పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, రఘు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ డిండిగాల లావణ్య, ప్రధానోపాధ్యాయులు అశోక్, వేణు, ఉపాధ్యాయురాలు స్వాతి, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, రాణి, నాయకులు రాజబోస్, నరేశ్, గంగనర్సయ్య, సంజీవ్, ప్రశాంత్, రఫీ, వినయ్, రఘు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 4: పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ పట్టణ పర్యవేక్షకురాలు ప్రతిభ సూచించారు. పోషణ మాసోత్సవంలో భాగంగా పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో గల అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలు, పిల్లలు, గర్భిణులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, సెప్టెంబర్ 4: మెట్‌పల్లి ఏవో దీపిక, ఏఈవో నరేశ్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా బుధవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి ఆత్మీయ సత్కారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్‌వై నేతలు ఒజ్జెల శ్రీనివాస్, గంగరాజం, గంగాధర్, చరణ్ ఉన్నారు.

బహుమతుల ప్రదానం

ధర్మపురి, సెప్టెంబర్ 4: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కాసర్ల నరసింహమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా రమేశ్

కొడిమ్యాల, సెప్టెంబర్ 4: మండల కేంద్రంలో బుధవారం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బూర్ల రమేశ్, గౌరవాధ్యక్షుడిగా పైడిపల్లి సతీశ్‌రావు, ఉపాధ్యక్షులుగా బర్ల నరేశ్, ఇనుగంటి సత్యానందం, ప్రధాన కార్యదర్శిగా ఆకుల వెంకటేశం, కోశాధికారిగా కల్లెపల్లి రమేశ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల గుప్పిట్లో ఈ-పంచాయతీ పోర్టల్

- డీపీవో ఆదేశాల మేరకు పాస్‌వర్డ్‌ల రీసెట్
- రెండు నెలలుగా కార్యదర్శులకు ఇబ్బందులు

మల్యాల, సెప్టెంబర్ 4: రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ-పంచాయతీ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండ్ల నిర్మాణ అనుమతులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, పన్నుల వసూలు, చెల్లింపుల కోసం యూబీడీ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి సత్వరమే ఆన్‌లైన్‌లోనే డిజిటలైజేషన్ చేస్తున్నది. ఇదంతా సజావుగానే ఉన్నా.. జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి పలు సమస్యలు, ఫిర్యాదులు రావడంతో కొన్ని గ్రామాల కార్యదర్శుల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను బ్లాక్ చేసి.. కొత్తవి పెట్టాలని.. మార్చిన పాస్‌వర్డ్‌లను సైతం ఎవరికీ చెప్పవద్దని మండలాల్లో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మల్యాల మండల మేజర్ గ్రామ పంచాయితీ మినహా మిగతా 18 గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను మార్చేశారు. పలు గ్రామ పంచాయతీల పరిధిలో నూతన గృహ నిర్మాణాల ఆర్డీలు, ఇంటి పన్ను వసూళ్లు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను లాగిన్‌లో చూసుకునే పరిస్థితి లేకపోవడంతో అనుమతుల్లో జాప్యం జరుగుతున్నది. ఈ వ్యవహారాలన్నింటినీ మండల కేంద్రంలో పనిచేసే ఈ-పంచాయతీ ఆపరేటర్ వద్దకు వెళ్లి చేసుకోవాల్సిన పర